# శాల్తో నాయుడు

రచన,
శ్రీ ఎ. వి. సీతారామమూర్తి, బి,యస్.సి.

'ఒరేయ్ జగన్! హేపీ న్యూస్‌రోయ్!' అంటూ పరుగెత్తుకుంటూ వచ్చాడు అప్పల నాయుడు.

'ఏమిటో ముందు చెప్పేడుద్దూ, ఏమిటలా వగర్చుకుంటూవచ్చావ్' జగన్నాధం బ్లేడు కున్నసబ్బు నురుగను కడుగుతూ...

'చెప్తే వెదవ్వి అమాంతంగా క్రిందపడి పోతావ్ ఆనందాప్ని తట్టుకోలేక'

'అబ్బబ్బ వెదవ సస్పెన్సుమాని అసలేమిటో చెప్పరా'

'ఒరే అబ్బీ! మన కాలేజీకికొత్తపిట్టవచ్చింది రేపటినుండి మనక్లాసే ఆమెకు పంజరము'

'ఓరి అప్పిగా ఇంతోటిదానికి అంతసస్పెన్సు ఎందుకురా? వెదవ్వి ఆడపురుగు మొగమెరగ నట్టు.'

'అదికాదురా జగన్' ఎంత బావుందను కున్నావ్. వెదవ్వి నీకందమంటే ఏం తెల్సు' రంభరా! ఓల్డుమోడలు కాదు సుమీ అప్టుడేట్ ఫేషన్, ఆవైట్ బ్లూటెర్లిన్ శారీ, రోజ్ కలర్ జాకెట్, ఆవిడరోజీ స్కిన్ కుఎంతో బాగు న్నాయి చాలురా...ఇంకా...

'ఒరేయ్! ఆపు నీభాగవతం. రేపు చూ స్తాంగా ఇంక యిక్కడ అరవకు నాకుచిరాకెత్తు తోంది. ఇంకా ఇలారోజూ వాగావంటే వార్డెన్‌తోచెప్పి నీ రూంమార్పించేస్తా. వెదవ్వి కాలేజీకివచ్చి నాలుగురోజులైందో లేదో తెగ వాగుడు నేర్చుకున్నావ్. ఇలావుంటే యీ ఏడాదిగో...'

'చదివేడి శేవులే' అంటూ జారుకున్నాడు అప్పలనాడ్డు.

× × ×

ఉదయం తొమ్మిదన్నర అయింది. వాతా వరణం వెచ్చగావుంది, మున్సిపాలిటీ బళ్ళు అక్కడక్కడ కనబడుతున్నాయి. కాలేజీగేటు నుండి ఒక్కొక్క శాల్తీ వెలువడుతోంది. ఎంట్రెన్సుబిల్డింగు డాబాపై ఒక డజను నేత్ర ద్వయాలు గేటుగుండా లోపలకువచ్చే శాల్తీ లను పరిశీలిస్తున్నాయ్.

వైటుయూనిఫారం విత్ బ్లాక్‌బూట్... బ్లాక్ అండ్ వైటువిత్ హవాయ్...వన్ విత్ సైకిల్....శాల్తీలు ఎక్కువౌతున్నాయి.... జంటలు,...గ్రూపులు... లేడీస్...జంట్స్...

'ఆరెండు జడలు పియుసీటరోయ్' అరిచింది డాబామీదో గొంతు. 'సయ్‌వాట్ బెటర్' అన్నాడొకస్వామి 'ఏడిశావ్' అందొక ఆర్డు స్టూడెంట్ గొంతు. గేటుదగ్గర చీకటైనంత పనైంది వెంటనే జగేల్‌మని మెరుపుమెరిసింది. అంతే? వాతావరణం మారినట్లయింది. అందరు వానవస్తోందమకొని ఆకాశంపైకిచూచారు కానీ అది నిర్మలంగానేవుంది. నాయుడు ఒక్కఎగురు ఎగిరి సాధువురావు మెడచుట్టేశాడు. రావు వుక్కిరి బిక్కిరయ్యాడు మిగతా వారంతా పిడుగుపడ్డంత భయపడిచూశారు. అప్పిగాడి దక్షిణహస్తవు చూపుడువేలు కాలేజీ గేటు వైపు గురిచూపుతోంది. అందమూ వితంగా చూడబోయారు.

బ్లాక్‌శారీ విత్ హైహీల్డ్. మెరుపులాంటి పిల్లి, అప్పల్నాయుడు వుక్కిరి బిక్కరై గెంతే శాడు. 'ఇన్నాళ్లకు కాలేజీకొకలైట్' అనేశాడు,

వీడికావు తెలుపు కొరుక్కుతింటావా శోభిదా నిలాగ అంత తెలుపేమిటి! పైగా డ్రస్ కాంబి నేషను తెలియదు బ్లాక్ ఇండికేట్స్ సారీ, అని హీపీ' అన్నాడు సాధువురావ్.

'పావోయ్ నీకసలు ఫేషనే తెలియదు అన్నట్టు నీపేరే సాధువురావు కాషాయరంగు బాగుంటుంది కదు మాష్టారూ!' అంటూ దెప్పి పొడిచాడునాయుడు. నాయుడుకున్న ఉత్సాహం మరెవ్వరికీ లేకపోయింది. ఆ అమ్మాయి యించుమించు మేటమెట్లు దిగువకువచ్చేసింది. పాదనమానేసి క్రిందకు పరుగెత్తాడు అప్పల్నాయుడు.

\+ \+ \+

మర్నాడునుంచీ ఆ అమ్మాయే అప్పిగాడు మదిలో అవతరించి పెరుగుతోంది నాయ్డు దెయ్యంపట్టినవాడిలా మొహంలో ఫీలింగులు మొదపెట్టాడు. రోజూ ఆ అమ్మాయిచుట్టు ఈగలాతిరగడం అలవాటయిపోయింది. ప్రొద్దు లేవడం టిఫిన్ చేసి ఎనిమిదిన్నరకు పుస్తకాలు పట్టుకొని బయలుదేరేవాడు బస్సులో ఆ అమ్మాయి ఇంటిదగ్గరగా దిగడం, ఆ అమ్మాయి బయలుదేరడం చూసి ఆ అమ్మాయిని క్రాస్ చెయ్యడం బస్ స్టాప్‌లో ఆ అమ్మాయితో సహా (దూరంగా) నిల్చోవడం, ఆదేబస్సు ఎక్కి కాలేజీకి రావడం అలవాటైపోయింది.

హాష్టల్లో రాత్రిళ్ళందరూ ప్రశ్నించేవాడు. వేళాకోళం చేశేవారు దెప్పిపొడిచేవారు.

'అవున్రా ఇన్నాళ్ళు తిరిగిపేరేమిటో కనుక్కున్నావా అని ఒకడు, మాటామంతీ లేదురా! మూగప్రేమరా అని యింకొకడు.' అదే నాగేశ్వరావయితేనా కారులోవెళ్ళి బస్టాపులో పిల్లని లిఫ్టుఇస్తారమ్మనును 'ఎంచక్కాతర్వాత డ్యూయట్లు అవీనీ'...

'ఆః వీడిముఖం పాటలురావు, వీడికి కారు లేదు అంటాడింకొకడు.

'వీడిలో ఏక్టివ్‌నెస్ ఏమయిపోయిందిరా ఇపుడు వీణ్ణెవరుచూస్తారు. ఒరేఅప్పిగా ఎప్పలా వుంటే దానికేం ఖర్మ, నేనే ప్రేమించేస్తాను. నేనూ తెల్లగానేవుంటాను బోల్డు డబ్బుంది డ్యూయటుకుబదులు రికార్డుప్లేయరు కొందాం. ఎంచక్కా హెచ్‌యమ్‌వి రికార్డులు డజనూ, డ్యూయట్లే కొందాం' అన్నాడు పార్వతీశం.

అదోలా మొహంపెట్టి విప్పిన పుస్తకంలో మొహందూర్చాడు అప్పల్నాయుడు.

మరో పదిరోజులుగడిచాయి, ఒకటి రెండు సార్లు పెన్నిచ్చి, రసీదు తెచ్చి ఆపిల్ల పరిచయాన్ని వృద్ధిచేసుకుంటున్న అప్పల్నాయుడు కొంచెం తేరుకొని మునిపటికంటె నీటుగా ట్రిమ్‌గా తయారౌతున్నాడు.

సోమవారం క్లాసుసీరియస్‌గా అవుతోంది. నాయుడు లేటుగావచ్చి వెనుకసీట్లో కూర్చొన్నాడు. రోజూకంటే విచారంగా ఉన్నాడు. ఆపిల్ల కనబడుటలేదు కాబోలు! క్లాసయ్యాక అందరూ చుట్టుపట్టేశారు 'నిజంగా ఆ అమ్మాయి కనబడలేదురా! 'వీవు' కాబోలురా అన్నాడొకడు. 'పెళ్లిట' అన్నాడింకొకడు. విచారంగా, తలోరకంగా అన్నారు నాయుడు హాష్టల్‌కి దారితీశాడు.

నాల్గురోజులుగడిచాయి,నాయుడు చింతతో ఉన్నాడు, బస్సులు వెదికాడు ఐదోరోజునాయ్డు ఎప్పటివనే ఉండి కాలేజీ పాటలుగురించి అడిగాడు. అందరూ ఆశ్చర్యపోయారు. నాయుడు నవ్వుతూ అసలుసంగతి చెప్పాడు.'ఆ అమ్మాయి యమ్. బి. బి. యస్ కి యప్లైచేసి, ఈలోగా కాలేజీలో చేరిందట యం.బి.బి. యస్ సీటొచ్చి వెళ్ళిపోయిందట...